# మీ సేవకుడిని.. భారీ మెజార్టీతో గెలిపించండి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- నల్లబండగూడెంలో ఎన్నికల ప్రచారం ప్రారంభం

కోదాడ రూరల్, నవంబర్ 2 : ప్రజా సేవే లక్ష్యంగా నిత్యం మీకు అందుబాటులో ఉంటున్న తనను సేవకుడిగా భావించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రజలను కోరారు. మండలంలోని నల్లబండగూడెం చిన్నగట్టుపై గల శివాలయం, ఆంజనేయ స్వామి, సాయి మందిరాల్లో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నల్లబండగూడెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని మంగళితండా, చిమిర్యాల, దొరకుంట, అల్వాలపురం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కరోనా కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలు ఎలా ఉన్నారని ఏనాడూ చూడని వారికి ప్రస్తుత ఎన్నికలో ఓటు వేయమని అడిగే హక్కు లేదన్నారు. నాడు, నేడు ఏనాడూ ప్రజల మధ్య ఉంటూ అన్నా అంటే తానున్నా అంటూ ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తూ మీలో ఒకడినైన తన కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి వారి చిరకాల వాంఛ తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ప్రతి గిరిజనుడు ఈ విషయాన్ని గుర్తుంచుకుని కారు గుర్తు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎంపీపీ చింతా కవితారెడ్డి, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కాసాని శ్రీనివాస్, శెట్టి సురేశ్‌నాయుడు, మండల సమన్వయ సభ్యులు శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు, బాలబోయిన వేలాద్రి, గంటా శ్రీను, ఎస్‌కే.ఉద్దండు, ఎడ్లపల్లి వెంకటేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు నల్లపాటి నర్సింహారావు, కంచుగంటి గోపి, గోసు గోపి, కొళ్లరి వెంకట్, ధరావత్ బాబ్జి, నాగేశ్వర్‌రావు, గడిపూడి శ్రీకాంత్, పెంట్యాల విష్ణువర్ధన్‌రావు, ధరావత్ వీరు, బారు మోహన్‌రావు, తుపాకి భాస్కర్, బీఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



నల్లబండగూడెం వద్ద బీఆర్‌ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డిని ఆలింగనం చేసుకుంటున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

### అడుగడుగునా జన నీరాజనం

కోదాడ మండలంలోని నల్లబండగూడెం, మంగలితండా, చిమిర్యాల గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా జన నీరాజనం పట్టారు. గ్రామ సరిహద్దుల నుంచి పూల జల్లుతో స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి వీర తిలకం దిద్ది విజయం మీదేనని భరోసా కల్పించారు. ప్రతి గ్రామంలో బీఆర్‌ఎస్ చేపట్టిన అభివృద్ధి, గతంలో ఎలా ఉండేదో ఎమ్మెల్యే వివరిస్తుండగా ప్రజలు, పెద్దలు శ్రద్ధగా ఆలకించారు. అభివృద్ధి కావాలంటే కారు గుర్తుకు ఓటేయాలని ప్రజలను కోరారు. కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆలింగం చేసుకుని ప్రజలకు అభివాదం చేయడంతో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు కలిసి కారు గుర్తును గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు.

### కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక

మోతె, నవంబర్ 2 : మండలంలోని రాంపురం తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపసర్పంచ్ సునీతాలఖాన్, అంగోతు పొట్టి, పలువురు నాయకులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాలాభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని తెలిపారు. వచ్చే ఎన్నికలో మూడోసారి బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చి పలువురు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి బీఆర్‌ఎస్ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్య ఉంటున్న ఎమ్మెల్యే మల్లన్నకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సాజ్యా, ఎంపీటీసీ కవితామహేందర్, రాంబాబు పాల్గొన్నారు.

### బృందావనపురంలో..

నడిగూడెం : మండలంలోని బృందావనపురంలో పలు పార్టీలకు చెందిన 100మంది నాయకులు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సమక్షంలో బుధవారం రాత్రి బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గులాబీ జెండాతోనే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లా నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, పీఏసీఎస్ చైర్మన్ పుట్టా రమేశ్, దేవబత్తిని సురేశ్‌ప్రసాద్, అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్ పాల్గొన్నారు.



మంగళితండాలో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న ప్రజలు



సమావేశంలో పాల్గొన్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధికారులు

## ఎన్నికల నిబంధనలకు పూర్తిగా సహకరిస్తాం

- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావ్
- చిల్లకల్లులో సమావేశమైన రెండు జిల్లాల అధికారులు

కోదాడటౌన్, నవంబర్ 2 : ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు సాఫీగా సాగేందుకు ఎన్‌టీఆర్ జిల్లా చిల్లకల్లులో ఆ జిల్లా కలెక్టర్, డీసీపీ, పలు శాఖల అధికారులతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే, ఇతర శాఖల అధికారులు గురువారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావ్, విజయవాడ డీసీపీ రజిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు నిబంధనల ప్రకారం పారదర్శకంగా సాగేందుకు పూర్తి సహకారం ఇస్తామన్నారు. ఈ రాష్ట్రం నుండి అక్రమంగా తరలించే మద్యం, డబ్బులు, ఇతర వస్తువులపై సరిహద్దులో గట్టి భద్రత చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని శాఖలతో సమన్వయంతో పని చేస్తామన్నారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ముక్త్యాల చెక్ పోస్ట్, రామాపురం క్రాస్ రోడ్ వద్ద గట్టి భద్రతను చేపడతామన్నారు. ఆయా శాఖల నుంచి పూర్తి సమాచారం డీఓ, సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఎస్పీలకు అందిస్తామన్నారు. అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావ్ మాట్లాడుతూ ఆయా జిల్లాల నుంచి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి రవాణా అవుతున్న డబ్బు, మద్యంతో పాటు ఇతర అంశాలపై తమ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నందిగామ ఆర్డీఓ సాయిబాబా, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కోదాడలో నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

కోదాడ టౌన్, నవంబర్ 2 : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియకు పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టేందుకు ఆర్ఓ కార్యాలయం వద్ద 360 డిగ్రీల కోణంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నామినేషన్ల ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థుల నామినేషన్లకు నూతన ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

మునగాల, నవంబర్ 2 : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీఓ శ్రీరాములు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకుని వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ ఆంజనేయులు, సర్పంచ్ కొప్పుల వీరమ్మ, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేయాలి

అనంతగిరి, నవంబర్ 2 : మండలంలో ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు కోరారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తగూడెం, గోండ్రియాల, కృష్ణాపురం, మొగలాయికోట, లక్కవరం గ్రామాల్లో ముఖ్య నాయకులతో గురువారం సమావేశమయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు, కోదాడ నియోజకవర్గ అభివృద్ధి పనులు ప్రజలకు తెలపాలని కోరారు. సమావేశాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గింజుపల్లి రమేశ్, బీఆర్‌ఎస్ నాయకులు మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య

నడిగూడెం, నవంబర్ 2 : ఎంపీ ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బడేటి చంద్రయ్య ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం తాసీల్దార్ హేమమాలినికి వినపత్రం అందించారు. కార్యక్రమంలో అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్, దున్నా సుధాకర్, కాసాని సతీశ్, బొల్లం శ్రీను, దాసరి శ్రీను పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌ను గెలిపించాలి

- నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కోదాడ టౌన్ : ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు రోజారమణి

నడిగూడెం, నవంబర్ 2 : ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మరోసారి గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. గ్రామాల అభివృద్ధి బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో అనంతుల ఆంజనేయులు, బోనగిరి ఉపేందర్, జలీల్, బొల్లం శ్రీను, దున్నా సుధాకర్, శ్రీను పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ విజయాన్ని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు పట్టణంలోని పలు వార్డుల్లో గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి బొల్లం మల్లయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ఓటర్లకు కలిసి వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ఇర్ల రోజారమణి, సహకార సంఘం వైస్ చైర్మన్ బుడిగం నరేశ్, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కమదన చందర్‌రావు, కోట మధు, నాయకులు కాళిదాసు వెంకటరత్నం, ఇమ్రాన్ ఖాన్, ఖాజా మొహీనుద్దీన్, నిజాం, ప్రతాప్‌రెడ్డి, గంధం పాండు పాల్గొన్నారు.

మునగాల : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్ నాయకులు మండలంలోని గణపవరం గ్రామ సాయిబాబా ఆలయంలో గురువారం పూజలు నిర్వహించారు. అదేవిధంగా రేపాల గ్రామ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం కావడం ఖాయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గణపవరం సర్పంచ్ కొండపల్లి విజయనర్సింహారావు, గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, ఆదిరెడ్డి, కేతిరెడ్డి జితేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

చిలుకూరు : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ రెండోసారి భారీ మెజార్టీతో గెలుపునకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు నిరంతరం కష్టపడి పనిచేయాలని పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్లూరి శ్రీను కోరారు. మండలంలోని బేతవోలు గ్రామంలో గుడి, మసీదు, చర్చిలో గురువారం ప్రార్థనలు చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మల్లయ్యయాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించాలని కోరారు. విపక్షాల కుట్రలను తిప్పికొడుతూ ప్రచారం ముమ్మరం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్కినపల్లి జానకిరామాచారి, యగ్గడి శ్రీను, ప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునగాల : గణపవరం సాయిబాబా ఆలయంలో పూజలు చేసి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ఆవిష్కరిస్తున్న నాయకులు



చిలుకూరు : బేతవోలు ఆలయంలో పూజలు చేసి ప్రచారం ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు